ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరైన

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

సిటీబ్యూరో, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ): ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గురువారం పోలీసుల విచారణకు హాజరయ్యారు. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణను జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి నేతృత్వంలో చేపట్టిన విషయం తెలిసిందే. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను విచారణకు హాజరుకావాలంటూ పోలీసులు ఈ నెల 9వ తేదీన నోటీసులు జారీ చేశారు. ఇందులో భాగంగా ఆయన గురువారం జూబ్లీహిల్స్ ఠాణాలో ఏసీపీ వెంకటగిరి బృందం నిర్వహించిన విచారణకు హాజరయ్యారు. గంటన్నర పాటు ఆయనను పోలీసులు విచారించారు. విచారణ అనంతరం లింగయ్య మీడియాతో మాట్లాడుతూ.. అదనపు ఎస్పీ తిరుపతన్నతో మాట్లాడిన కాల్స్‌కు సంబంధించిన వివరాలపై పోలీసులు ప్రశ్నించారని వెల్లడించారు. పోలీసులు అడిగిన ప్రశ్నలకు తాను సమాధానం చెప్పానన్నారు. తనకు తెలిసిన అధికారి కాబట్టి గతంలో తిరుపతన్నతో మాట్లాడానని, మదన్‌రెడ్డి, రాజ్‌కుమార్‌ల ఫోన్ నంబర్లు ఆయన అడిగాడని, తన అనుచరుల వద్ద నుంచి ఆ నంబర్లు సేకరించి ఆయనకు ఇచ్చానని, అదే విషయాన్ని విచారణలో వెల్లడించానన్నారు. నంబర్లు ఎందుకని తిరుపతన్నను ప్రశ్నించానన్నారు. మునుగోడు ఎన్నికల సమయంలో ప్రచారం ఎలా జరుగుతుందనే విషయాన్ని తిరుపతన్న తనను అడిగాడని, ప్రచారానికి సంబంధించి కూడా ఫోన్లో మాట్లాడానన్నారు. వేముల వీరేశం అనుచరుల ఫోన్ ట్యాప్ చేశాననేది అవాస్తవమని, మీడియాలో ఎక్స్‌పోజ్ కావాలనే ఉద్దేశంతో కొంత మంది నాపై కామెంట్లు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కేసులో నన్ను ఎప్పుడు పిలిచినా విచారణకు సహకరిస్తానని పోలీసులకు చెప్పానని ఆయన వెల్లడించారు. తిరుపతన్నతో మాట్లాడిన కాల్ లిస్ట్ ఆధారంగానే నన్ను ప్రశ్నించారని, నా వాంగ్మూలాన్ని వీడియో రికార్డు చేశారని తెలిపారు. రాజకీయ నాయకులతో పరిచయం ఉన్న పోలీసు అధికారులు, ఇతర అధికారులు మాట్లాడుతుంటారని, మేం కూడా వాళ్లతో మాట్లాడుతుంటామన్నారు. అలాంటిది ప్రభుత్వం తనపై కక్ష్య సాధింపులో భాగంగానే ఇలా విచారణకు పిలిపించారని ఆరోపించారు.

నెక్లెస్ రోడ్‌లో 2కే రన్

డ్రగ్స్ రహిత తెలంగాణ పేరుతో రన్

పోస్టర్‌ను ఆవిష్కరించిన నగర పోలీస్ కమిషనర్

బంజారాహిల్స్, నవంబర్ 14: తెలంగాణ విద్యా సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 21న నెక్లెస్ రోడ్‌లో డ్రగ్స్ రహిత తెలంగాణ పేరుతో నిర్వహించనున్న 2కే రన్, మానవహారం కార్యక్రమాల పోస్టర్‌ను నగర పోలీస్ కమిషనర్ సీవీ. ఆనంద్ ఆవిష్కరించారు. గురువారం బంజారాహిల్స్ రోడ్ నం. 12లోని కమాండ్ కంట్రోల్‌లో పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం కమిషనర్ సీవీ.ఆనంద్ మాట్లాడుతూ.. చెడు వ్యసనాలకు లోనై నిండు జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. తల్లిదండ్రులకు మానసిక వ్యథను మిగిల్చవద్దన్నారు. డ్రగ్స్ మహమ్మారిని రూపుమాపేందుకు పోలీసుశాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని, తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై నిఘా పెట్టి డ్రగ్స్ వైపు వెళ్లకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యా సమితి అధ్యక్షుడు పెండెం తారక్ గౌడ్, లయన్ అశోక్, సాయినాథ్ రెడ్డి, మంత్రి రాజు, చిరంజీవి, శ్యామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత తెలంగాణ 2కే రన్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నగర పోలీస్ కమిషనర్ సీవీ.ఆనంద్ తదితరులు

మంచిరేవుల సమీపంలోని ఔటర్ రింగ్‌రోడ్డుపై కారులో చెలరేగుతున్న మంటలు

ఔటర్ రింగ్‌రోడ్డుపైకారులో మంటలు

తృటిలో తప్పిన ప్రమాదం

మణికొండ, నవంబర్ 14: ఔటర్ రింగ్‌రోడ్డుపై వెళ్తున్న ఓ కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో అందులో ప్రయాణిస్తున్న కుటుంబ సభ్యులంతా భయాందోళనకు గురై పరుగులు తీశారు. ఈ ఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఇటీవల కొనుగోలు చేసిన కొత్త కారులో ఓ వ్యక్తి కుటుంబ సమేతంగా గచ్చిబౌలి నుంచి సంతోషంగా ఓ వివాహ శుభకార్యానికి వెళ్తున్నాడు. మంచిరేవుల సమీపంలోని ఔటర్ రోడ్డుపై వెళ్తుండగా కారులోంచి పెద్ద ఎత్తున మంటలు వచ్చాయి. కారులో ఉన్న చిన్న పిల్లలతో సహా ఐదుగురు హుటాహుటిన బయటకు వచ్చారు. అప్పటికే బానట్ పూర్తిగా కాలిపోయి.. కారు లోపలికి మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి. ఈ ప్రమాదాన్ని గమనించిన బాటసారులు.. సమీపంలో మొక్కలకు నీళ్లు పడుతున్న పైపుతో మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. కానీ, మంటలు ఏ మాత్రం అదుపులోకి రాలేదు. మంటలు ఎగిసి పడుతుండగా ఫైర్ సిబ్బందికి సమాచారమిచ్చారు. వారు సమయానికి రాకపోవడంతో కారు బుగ్గిపాలైంది. ఈ ప్రమాదానికి కారణాలు ఇంకా తెలియరాలేదు. విషయం తెలుసుకున్న నార్సింగి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సీతాఫల్‌మండిలో ఆబ్కారీ దాడులు

సిటీబ్యూరో, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ): సీతాఫల్‌మండి ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్న ఒక వ్యక్తిని ఎస్‌టీఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి 1.20 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌టీఎఫ్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ కథనం ప్రకారం.. ముషీరాబాద్‌కు చెందిన రాజుబాబు కొంతకాలంగా సీతాఫల్‌మండి ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్నాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ పోలీసులు రాజుబాబును రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్టు చేశారు. అంతేకాకుండా.. రాజుబాబు ఇచ్చిన సమాచారంతో హేమలత, నాగరాణిపై సైతం కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును ముషీరాబాద్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు.

మరో కేసులో..

కూకట్‌పల్లి చిత్రమాల పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్ విక్రయిస్తున్న అద్దిరెడ్డి సాయికిరణ్‌ను ఎస్‌టీఎఫ్ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి 2.40గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్‌తో పాటు ద్విచక్రవాహనం, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును బాలానగర్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు.

RBVRR WOMEN'S COLLEGE OF PHARMACY
II 3-4-343, Barkathpura, Hyd. + 40 27563065, 9848930555
Approved by PCI & Affiliated to Osmania University
TG EAPCET Code: RBVW : www.rbvrrwcp.orq
NOTIFICATION FOR "CATEGORY-B" SEATS - 2024-25
Applications are invited from the Eligible candidates for admission into **B.Pharmacy and Pharm D 1st Year** Courses under **"Category -B"** (Management Quota 30%) for the Academic Year 2024-25. Admissions are based on Merit. Applications may be obtained from website / office of the College. This is Non-Minority Private college.
Tuition Fee : B.Pharmacy - Rs.75,000/- **Pharm D - Rs. 90,000/-**
Filled-in-applications & enclosures along with Registration Fee of **Rs.500** to be paid in cash to be reached on or before **23-11-2024 by 5.00 pm** at the College Office .
Hon. Secretary-cum-Correspondent

కోర్టుకు హాజరైన భుజంగరావు

గంట పాటు హైడ్రామా

హైకోర్టు ఆదేశాల మేరకు విడుదల

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ): ఫోన్ల ట్యాపింగ్ కేసులో అదనపు ఎస్పీ భుజంగరావు మధ్యంతర బెయిల్ గడువు పెంచాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించడంతో ఊరట లభించింది. కోర్టు ఎదుట లొంగిపోతారా.! లేని పక్షంలో నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తానని మెజిస్ట్రేట్ తెలిపారు. సోమవారం వరకు వెసలుబాటు కల్పిస్తూ హైకోర్టు గురువారం ఉత్తర్వులు జారీ చేసిందని నిందితుడి తరపు న్యాయవాది కోర్టుకు విన్నవించారు. మధ్యంతర బెయిల్ గడువును పొడిగించాలని 13న న్యాయవాది చేసిన వాదనల్ని తోసిపుచ్చిన నాంపల్లిలోని 1వ అదనపు జిల్లా కోర్టు జడ్జి రమాకాంత్ డిస్మిస్ చేశారు. జిల్లా కోర్టులో నాలుగోసారి నిందితుడికి చుక్కెదురైంది. దీంతో నిందితుడు తెలంగాణ హైకోర్టును అశ్రయించి శస్త్ర చికిత్సల నేపథ్యంలో గడువును పొడిగించాలని కోరారు. సోమవారం వరకు గడువును పొడించి హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. సోమవారం వాదనలు పూర్తయిన తర్వాత వెలువడే తీర్పు ప్రకారం కోర్టు ఎదుట లొంగిపోవాలా.! లేదా అనే విషయంపై స్పష్టత లభిస్తుంది. ఇదిలా ఉండగా.. హైకోర్టు ఉత్తర్వుల ప్రతిని కోర్టుకు సమర్పించేందుకు సుమారు గంట సమయాన్ని ఇవ్వాలని న్యాయవాది కోరారు. హైకోర్టు జస్టిస్ కె.సుధాకర్ సమక్షంలో గురువారం వాదనలు జరిగాయని, అత్యవసరంగా సోమవారం వరకు గడువును పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలిపారు. సోమవారం మరోసారి హైకోర్టులో వాదనలు కొనసాగనున్నట్టు న్యాయవాది మెమోను దాఖలు చేశారు. హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వు ప్రకారం నిందితుడికి వెసలుబాటు కల్పిస్తూ 14వ అదనపు చీఫ్ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ విడుదల చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీంతో నిందితుడు కోర్టు నుంచి విడుదలయ్యారు. అదేవిధంగా.. టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు తరపున దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై గురువారం వాదనలు జరిగాయి. సోమవారం నాడు బెయిల్ పిటిషన్‌పై వాదనల్ని కోర్టుకు వినిపించాల్సి ఉంటుంది. జ్యూడీషియల్ రిమాండా.! విడుదలా.! అనే అంశంపై సుమారు గంటసేపు హైడ్రామా నెలకొంది. ఈ కేసు తదుపరి విచారణ ఈ నెల 27కు వాయిదా వేసిన విషయం తెలిసిందే.

రవాణా శాఖ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సురేందర్ మోహన్‌ను గురువారం ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ సి. రమేశ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.
- సిటీబ్యూరో, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ)

కేపీహెచ్‌బీ కాలనీలో దారి దోపిడీ

రోడ్డుపై వెళుతున్న వారిని వెంబడించి

బంగారు గొలుసు, సెల్‌ఫోన్‌ల తస్కరణ

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 14: కేపీహెచ్‌బీ కాలనీలో అర్ధరాత్రి జరిగిన దారి దోపిడీ ఘటన కలకలం రేపింది. బైక్‌పై వెళ్తున్న వారిని వెంబడించిన దుండగులు.. రెండు చోట్ల దారి దోపిడీకి పాల్పడ్డారు. బాధితుల నుంచి దుండగులు దొరికినంత దోచుకుని పారిపోయారు. ఈ ఘటనలు కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నాయి. పోలీసుల కథనం ప్రకారం.. నెల్లూరు జిల్లాకు చెందిన మురహరి శెట్టి అంకమరావు జగద్గిరిగుట్టలో ఉంటున్నాడు. బుధవారం రాత్రి 10 గంటల సమయంలో అతడు తన మోటర్ సైకిల్‌పై కైత్లాపూర్‌కు వెళ్లి.. తిరిగి కేపీహెచ్‌బీ కాలనీ 4వ ఫేజ్ మీదుగా.. ముంబై జాతీయ రహదారి వైపు వస్తున్నాడు. రాత్రి 12 గంటల సమయంలో కేపీహెచ్‌బీ కాలనీలోని లోధా అపార్ట్‌మెంట్స్ వద్దకు రాగానే.. అతడికి ట్రాన్స్‌జెండర్‌లు కనిపించారు. అటు వైపు వెళ్లకు.. అక్కడ దారి దోపిడీ దొంగలు ఉన్నారంటూ హెచ్చరించారు. కానీ, అతడు ముందుకు సాగుతుండగా.. రెండు బైక్‌లపై వచ్చిన నలుగురు దుండగులు అంకమరావును వెంబడించి బైక్‌ను ఆపారు. వారి ముఖానికి మాస్కులు (సిక్కు సమాజానికి చెందిన వ్యక్తులు) వేసుకుని ఉన్నారు. బాధితుడిని బెదిరించి 1.5 తులాల బంగారు గొలుసు, సెల్‌ఫోన్‌ను లాక్కున్నారు.

మరో ఘటనలో.. కేపీహెచ్‌బీ కాలనీలో భోజనం చేసేందుకు వచ్చి.. తిరిగి బోరబండకు బైక్‌పై వెళ్తున్న వెంకటసురేశ్‌ను మాస్కులతో ఉన్న నలుగురు సిక్కు యువకులు ఆపారు. అతడి వద్ద డబ్బులు లేకపోవడంతో సెల్‌ఫోన్ లాక్కొని పారిపోయారు. ఈ రెండు దారి దోపిడీలలో సిక్కు మతానికి చెందిన యువకులు ఉన్నట్టు బాధితులు చెబుతున్నారు. గురువారం అంకమరావు, వెంకట సురేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. దారి దోపిడీలకు పాల్పడిన దుండగులను గుర్తించేందుకు పోలీసులు పలు సీసీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.

నాన్‌డ్యూటీ పెయిడ్ మద్యంపై నిఘా పెట్టండి

సమీక్షా సమావేశంలో రంగారెడ్డి డీసీ పి.దశరథ్

సిటీబ్యూరో, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ): నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌పై ఆబ్కారీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కమిషనర్ పి.దశరథ్ అన్నారు. గురువారం ఆబ్కారీ భవన్‌లో నిర్వహించిన రంగారెడ్డి డివిజన్ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎక్సైజ్ శాఖ అంటే ప్రజల్లో మంచి భావన కలిగేలా అన్ని స్థాయిల సిబ్బంది, అధికారులు వ్యవహరించాలన్నారు. డివిజన్‌లోని ఐదు ఈఎస్‌ల పరిధిలో ఉన్న ఫంక్షన్ హాళ్లు, ఫామ్‌హౌస్‌ల్లో జరిగే విందుల్లో తెలంగాణ మద్యం వినియోగించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ వినియోగించేవారిపై కఠినంగా వ్యవహరించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. మద్యం దుకాణాల్లో ఎంఆర్‌పీ ఉల్లంఘన జరగకుండా అధికారులు నిఘా పెట్టాలన్నారు. అంతే కాకుండా.. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలపై కూడా అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఏసీ ఆర్.కిషన్, మేడ్చల్, మల్కాజిగిరి, శంషాబాద్, సరూర్‌నగర్, వికారాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు ఎస్.కె.ఫయాజుద్దీన్, కె.నవీన్ కుమార్, ఎన్.కృష్ణప్రియ, ఉజ్వలారెడ్డి, విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆబ్కారీ భవన్‌లో నిర్వహించిన రంగారెడ్డి డివిజన్ సమీక్షా సమావేశంలో అధికారులు

ఆటోపై కూలిన భారీ వృక్షం.. గాయపడ్డ డ్రైవర్

మింట్ కాంపౌండ్‌లో కూలిన భారీ వృక్షం

ఆటోపై పడటంతో డ్రైవర్‌కు గాయాలు

ఖైరతాబాద్, నవంబర్ 14 : భారీ వృక్షం ఆటోపై పడటంతో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఖైరతాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఎల్బీనగర్‌కు చెందిన సయ్యద్ జానీ ఆటోడ్రైవర్. రోజు వారీగా ఆటో నడుపుతూ.. మింట్ కాంపౌండ్ వద్ద ఆటోను ఆపి అందులో కూర్చున్నాడు. అదే సమయంలో ఒక్కసారిగా భారీ వృక్షం ఆటోపై పడటంతో తల, భుజానికి గాయాలయ్యాయి. చుట్టు పక్కల వారు గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు. చికిత్స నిమిత్తం డ్రైవర్‌ను ఆస్పత్రికి తరలించారు.

కలెక్టరేట్‌లో ఉద్యోగుల నిరసన

సిటీబ్యూరో, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ): లగచర్ల ఘటనకు నిరసనగా తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు గురువారం హైదరాబాద్ కలెక్టరేట్ ముందు ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉద్యోగుల ఐకాస చైర్మన్ వి.లచ్చిరెడ్డి హాజరయ్యారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం హైదరాబాద్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల జేఏసీ నాయకులు రామకృష్ణ, ఎస్.రాములు, డా.జి.నిర్మల, దర్శన్‌గౌడ్, డా. కత్తి జనార్దన్, దేవికా, శ్రీరాం, హరికిషన్, ఉదరగోపాల్, విజయారావు, సుగుణిని, హేమలత, రాబర్ట్ బ్రూస్, రోహిత్‌నాయక్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

23న బీసీ కమిషన్ ప్రజాభిప్రాయ సేకరణ

సిటీబ్యూరో, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాపై రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల నుంచి అభ్యర్థనలను స్వీకరించేందుకు తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ నేతృత్వంలోని బృందం ఈ నెల 23న కలెక్టరేట్‌లో ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నదని జిల్లా అదనపు కలెక్టర్ ముకుంద రెడ్డి తెలిపారు. అందులో భాగంగా గురువారం కమిషన్ పర్యటన ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. బీసీల అభ్యున్నతి, జీవన స్థితిగతులపై సూచనలు, అభ్యంతరాలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో డీఆర్ఓ వెంకటాచారి, ఆర్డీఓలు రామకృష్ణ, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

విక్టోరియన్ మంత్రులతో ఎమ్మెల్యే మల్లారెడ్డి

సిటీబ్యూరో, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ): వైద్యరంగానికి సంబంధించిన నైపుణ్యాలపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి విక్టోరియా మంత్రులతో చర్చించారు. విక్టోరియన్ మంత్రులు అన్వర్ ఎడ్గోయెన్, నాటలీ హచిన్సన్ ఆహ్వానం మేరకు ఎక్సెల్ గ్లోబల్ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి మల్లారెడ్డి హాజరై పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా ఆస్ట్రేలియాలో డెంటల్, నర్సింగ్, కన్‌స్ట్రక్షన్ రంగాలలో ఉన్న నైపుణ్య లోటు పూడ్చేందుకు స్థానిక విద్యా వ్యవస్థలో అవసరమైన టెక్నికల్ స్కిల్స్, వైద్య సంబంధిత శిక్షణా అందించే విధంగా మల్లారెడ్డి విద్యా సంస్థలు ఆస్ట్రేలియాలో ప్రారంభించే అవకాశాలపై చర్చించారు.

రోడ్డు ప్రమాదంలో క్యాబ్ డ్రైవర్ మృతి

శంషాబాద్ రూరల్, నవంబర్ 14: రోడ్డు ప్రమాదంలో క్యాబ్ డ్రైవర్ మృతి చెందిన ఘటన గురువారం ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై అప్పారావు తెలిపిన కథనం ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన అమీర్‌ఖాన్ (31) డ్రైవర్. పదేండ్ల కిందట వలసొచ్చి రాజేంద్రనగర్ పరిధిలోని శాస్త్రిపురంలో ఉంటున్నాడు. గురువారం ఉదయం అరాంఘర్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు ప్రయాణికులను తీసుకొని వెళ్తుండగా.. రోడ్డు డివైడర్‌ను ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. బాటసారులు అందించిన సమాచారంతో ఘటనా స్థలానికి వెళ్లిన పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కారులో ఉన్న ప్రయాణికులకు మాత్రం ఎలాంటి గాయలు కాలేదు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు

విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి రాణించాలి

ఐటీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్ రంజన్

సిటీబ్యూరో, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ): విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి చదువుల్లో రాణించాలని ఐటీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్ రంజన్ అన్నారు. నగరంలోని రెసోనెన్స్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్స్ హైదరాబాద్ ఆధ్వర్యంలో 'రెసోఫెస్ట్ 2024' పేరుతో నిర్వహించిన వేడుకలను ఇనిస్టిట్యూషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. పూర్ణచందర్ రావు, బొలాంట్ ఇండస్ట్రీస్ వ్యవస్థాపకులు శ్రీకాంత్ బొల్ల, కిమ్స్ హాస్పిటల్ వ్యవస్థాపకులు భాస్కర్ రావు, ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీఎస్ మూర్తితో కలిసి ప్రారంభించారు. జయేశ్ రంజన్ మాట్లాడుతూ.. నాణ్యమైన విద్యను అందించే విద్యా సంస్థలను ప్రోత్సహించాలని, ఎందరో విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227.
NT-332542

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-335088

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715.
NT-339312

PLOT FOR SALE

★కంపెనీ వార్షికోత్సవం ఆఫర్: ఆలేరుకు అతి సమీపంలో వరంగల్ హైవే కేవలం గుంట: 2,49,999/- మాత్రమే. Ph: 7207166289.
NT-339304

★నాగార్జున సాగర్ హైవే యాదాద్రి టౌన్‌లో గజం. రూ. 8,990/-, DTCP అప్రూవ్డ్ లేఅవుట్‌లో & కడ్తాల్ మైసిగండి దగ్గర గజం: 9,990/-. స్పాట్ రిజిస్ట్రేషన్, 25% పేమెంట్ చేసిన వారికి 500 గ్రా. సిల్వర్ ఫ్రీ. ఫోన్: 9014297729.
NT-339388

★Tukkuguda HMDA Approved Residential Plots, Ready to Construction. SBI Bank Loan Facility Available. Call: 9700021777.
NT-339317

FLAT FOR SALE

★Kukatpally Prgt Ngr Hi-Rise 36 Floors 2BHK Flats 53L, 3 BHK 69L. ECIL Kapra indp house Gated G+2 120 Sq.yds. RS. 1.75 Cr. Rents 40K. Chegunta Plots Rs. 24L, Narketpally Plot 100 yds. 6L, Janagam Yerragollaphad 605 yds. Farm Land Rs. 4L. Narayankhed Kangti 605 yds. 6L. Cont: 9059163247.
NT-332541

HOUSE FOR SALE

★House for Sale: G+3 Flr. Koheda ESI Despencer Opp. CR Nagar Clny. Plot 47 part East & South Corner 40-0" Rds., 220 Sq.yd. 6200 Sft. Ph: 7995170539 / 8008170539 / 9912382688.
NT-334545

WANTED

★రియల్ ఎస్టేట్ రంగంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ప్రముఖ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు M/F కావలెను. శాలరీ + కమీషన్, ఫ్రీ ట్రైనింగ్ (Freshers Only): 9391184511.
NT-339356

★సోమాజిగూడ ఏరియాలో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన డ్రైవర్లు కావలెను. మంచి జీతం కలదు, PF మరియు ESI సౌకర్యం కలదు. సంప్రదించగలరు: 9154638558.
NT-334541

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ: 10K to 15K మరియు టీం లీడర్స్ శాలరీ: 50 వేల వరకు. ఇన్సెంటివ్ + అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9440515793.
NT-339387

CHANGE OF NAME

★I, SANDEEP KUMAR MAURYA, S/o. Rajendra Narain Maurya, declare that My Name is mentioned as SANDEEP MAURYA on My PAN CARD as allowed by the issuing Authority. My Name also reflects as SANDEEP MAURYA on My Daughter NAMRATA MAURYA's Class X and other Educational Certificates as per My Name on My PAN CARD. In her Birth Certificate the issuing Authority has used a short form for KUMAR & mentioned My Name as SANDEEP Kr. MAURYA. My Name should be consistently read as SANDEEP KUMAR MAURYA where the above discrepancy exists.
NT-31000

★I, NAMRATA MAURYA, D/o. Sandeep Kumar Maurya, hereby declare that SANDEEP KUMAR MAURYA, SANDEEP Kr. MAURYA, and SANDEEP MAURYA are all the Name's that belong to one person only I.E. My Father. I also declare that NEELAM MAURYA and NEELAM MUKHERJEE are the Name's that belong to one person only I.E. My Mother.
NT-31045

★I, NAGULAPALLI MUNNA BAI, D/o. Nagulapally Heera Bai, R/o. 8-90, Mirjaguda, Janwada, Shankerpally Mandal, Rangareddy District-500 075 have Changed My Name to NAGULAPALLY MUNNA BAI SINGH for all purposes.
NT-12417

★I, B.BIKSHAPATHI, S/o. Mallaiah, R/o F.No. 402, Satya Heights Apartment, Vaasthu Colony, Sirinagar, L.B. Nagar, Ranga Reddy Dist.-500 074. The Name was wrongly mentioned in My Study Certificates as B.BIKSHAPATHI. But, the correct and full Name is BODDU BIKSHAPATHI GOUD for all Record purpose.
NT-1479

★I, RACHURI GEETHA RANI, D/o. R.V.Rama Rao, R/o. H.No. 5-2-3/1/37, Plot No. 37, Sri Lakshmi Hayagreeva Nilayam, Tirumala Nagar Colony Extn., Meerepet, Uppal Mandal, Medchal-Malkajgiri District, TG. have Change My Name as BUDUGUPPA VIJAYA LAKSHMI, W/o. Buduguppa Bheemesh Kumar due to Marriage for all future purposes.
NT-339321

CHANGE OF NAME

★I, GOGIKAR SANDEEP, S/o. Yadilal, R/o. H.No. 2-2- 127/57, Vijayapuri Colony, Uppal, Hyderabad, Telangana State-500 039. Changed My Son Name from LOHITAKASH to ARYAN SRIKARAN.
NT-338957

★I, FARIDA BEGUM, W/o. Syed Mohd Aslam, Resident of H.No. 6-69, Kappugadda, Shamshabad (V) & (M), RR Dist., T.S. Change My Name from FAREEDA AWAD to FARIDA BEGUM for all purposes.
NT-326713

LOST

★I, GYARALA SAI PRATHAP, S/o. G.Nagesh Goud, R/o. 9-1